## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

RNI.No.TGTEL/25/A1964

# తోలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

పాఠకులకి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తోలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 52 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00

### ఉరి తీస్తున్నారంటేనే

# అత్యవసర కేసు

- మిగతావేవీ అత్యవసరంగా పరిగణించం
- సుప్రీం కోర్టు స్పష్టీకరణ



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 24 : అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి

2 లో

### విజయవాడలో

# ఉపరాష్ట్రపతి పర్యటన

- ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు
- ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్
- పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు
- ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు



(ఆకాంక్ష న్యూస్)

విజయవాడ, సెప్టెంబర్ 24 : తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భం గా ఉత్సవ కమిటీ- సభ్యులను,

2 లో

### గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా

# హైదరాబాద్

- హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జిపిసి ప్రారభం
- హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 24 : హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాల న్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిట సెంటర్ (జీసీసీ) ను ఆయన రాయ దుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యుూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు- చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక

2 లో

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఏలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే

(ఆకాంక్ష న్యూస్)



పాట్నా, సెప్టెంబర్ 24 : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయని, ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

2 లో



### కాంగ్రెస్ హామీలను నమ్మి

# మోసపోయిన ప్రజలు

### కరీంనగర్ డాక్టర్ దంపతులను పార్టీకి ఆహ్వానించిన కేటీఆర్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,సెప్టెంబర్ 24 :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవు తారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పు కొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం

2 లో

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 24 : గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు

2 లో

### కృష్ణా జలాలపై

# పరస్పర విరుద్ధ ప్రకటనలు

- ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది
- చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
- ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 24 : కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్‌ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు

2 లో

# బిజెపి బలపడుతోంది

- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 24 : తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు

2 లో

# గ్రూప్-1 విజేతలకు ఊరట

- పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే
- సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం
- అక్టోబర్ 16కు విచారణ వాయిదా

(ఆకాంక్ష న్యూస్)





హైదరాబాద్, సెప్టెంబర్ 24 : గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది. గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం

2 లో

# గ్రూప్-1 మెయిన్స్‌పై హైకోర్టు తీర్పు

- బిజెపి, బిఆర్‌ఎస్ విమర్శకులకు చెంపపెట్టు
- కాంగ్రెస్ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 24 : గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలపై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం ఇచ్చిన తీర్పు విమర్శకులకు కనువిప్పుకావాలని కాంగ్రెస్ తెలిపింది. ఈ అంశంపై అధికార కాంగ్రెస్ పార్టీ స్పందించింది. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

2 లో

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు. కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు... డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు- లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హాక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ-ఎంసీల సామర్థంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటు-న్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు. కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

## విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన

మొదటిపేజీ తరువాయి

మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. అమ్మవారి దర్శనా నంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసా దాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ-.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్‘ అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

## గ్రూప్-1 విజేతలకు ఊరట

మొదటిపేజీ తరువాయి

చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటుచేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా? అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు- చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు-) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ- సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది.

## గ్రూప్-1 మెయిన్స్‌పై హైకోర్టు తీర్పు

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని బద్నాం చేద్దా మనుకున్న వాళ్లకి.. ఈ కోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. గ్రూప్-1 ర్యాంకర్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాదు.. ఈ పరీక్షల రద్దు చేయడం ద్వారా ర్యాంకర్ల తల్లిదండ్రులను తీవ్ర ఆవేదనకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. బీఆర్ఎస్ పార్టీ ఒక్క గ్రూప్-1 పోస్టు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉద్యోగాలు రాకుండా అడ్డుకొని.. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారంటూ బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. అలాంటి వేళ.. కోర్టు తీర్పుతో న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని సామా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గ్రూప్ 1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని.. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలను రద్దు చేయాలంటూ కొందరు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. ఈ పరీక్షల జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలని.. లేకుంటే ఆ పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయించింది. అందులో భాగం దీనిపై తెలంగాణ హైకోర్టును టీ-జీపీఎస్‌సీ ఆశ్రయించింది.

## బిజెపి బలపడుతోంది...

మొదటిపేజీ తరువాయి

బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామ చందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

మొదటిపేజీ తరువాయి

శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్య మంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. ‘గిగ్ వర్కర్స్’కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్లు అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన... 5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు.

## కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన ప్రజలు

మొదటిపేజీ తరువాయి

చేశారని మండిపడ్డారు. దేవుని పేరు చెప్పి ఓట్లు వేసు కోవడం ఒక్కటే బీజేపీకి తెలుసన్న కేటీఆర్.. దేవుని పేరు చెప్పారనే కరీంనగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలుపించారని అన్నారు. కాంగ్రెస్ దొంగ మాటలు హైదరాబాద్ ప్రజలు నమ్మ లేదని.. కానీ ఊళ్లలో నమ్మి మోసపోయారని కేటీఆర్ వ్యాఖ్యానిం చారు.



# పెద్దపల్లి జిల్లా విద్యార్థినికి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రాతినిధ్యం

పెద్దపల్లి(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని ఎ.సింధు (9వ తరగతి) ప్రతిభ కనబరిచింది. తన అద్భుతమైన ఆటతీరు, చాకచక్యంతో సింధు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ క్రమంలో రాబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరపున ఆమె ప్రాతినిధ్యం వహించనుంది. నిజామాబాద్ జిల్లా వేదికగా ఈ నెల 25 నుండి 28 వరకు జరిగే ఈ పోటీలలో సింధు పాల్గొనడం పట్ల క్రీడాభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీడల పట్ల ఆసక్తి, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడం సంస్థ ధ్యేయమని అన్నారు. విద్యార్థులు క్రీడా రంగంలో కూడా రాణించాలనే లక్ష్యంతో ప్రతి విధంగానూ తోడ్పాటును అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్, బి.మంజుల పాల్గొని సింధు సాధనపై సంతోషం వ్యక్తం చేశారు. సింధు రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయాన్ని సాధించి జిల్లా గర్వాన్ని మరింత పెంచాలని అందరూ ఆకాంక్షించారు.



# కోటపల్లి మండలంలో యూరియా కోసం రైతుల అల్లాడింపు

మంచిర్యాల(ఆకాంక్ష) : రైతుల పంటలకు అవసరమైన ఎరువులు అందకపోవడంతో మరోసారి కష్టాలు ఎదురవుతున్నాయి. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద బుధవారం ఉదయం యూరియా పంపిణీకి సంబంధించి టోకెన్లను ఇవ్వడం ప్రారంభించారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే పెద్ద సంఖ్యలో రైతులు అక్కడికి తరలివచ్చారు. యూరియా కోసం క్యూలలో నిలబడిన రైతులు అదే సమయంలో కురిసిన భారీ వర్షాన్ని లెక్కచేయలేదు. తడిసిపోతూ కూడా కష్టపడి టోకెన్లు పొందేందుకు ఆత్రుతగా ఎదురుచూశారు. పంటలు ఎండిపోకుండా చూడాలన్న ఆందోళనతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూసి స్థానికులు కూడా చలించిపోయారు. యూరియా కోసం పడుతున్న కష్టాలు పగవాడికీ రాకూడదనే స్థితికి చేరారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటల కాలంలో ప్రతి సారి యూరియా కోసం ఇలా ఇబ్బందులు పడటం తమ దౌర్భాగ్యమని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలకు సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# జనగామ జిల్లా సదరం స్లాట్ బుక్ చేసుకోవాలి

## - గ్రామీణాభివృద్ధి అధికారి వసంత

జనగామ టౌన్:సెప్టెంబర్:24(ఆకాంక్ష) : దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ కోసం మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ వసంత తెలిపారు ఈనెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహించేక్యాంపులకు దృష్టిలోపం,గుడ్డి,తల సేమియా,లెప్రసీ, వినికిడి,మూగ, లెప్రసీమెంటల్, ఇల్నెస్, ఇంటలెక్చువల్కు కొత్తవి 110 స్లాట్లు ఉండగా రెన్యువల్ 87 స్లాట్లు మొత్తంగా 197 ఉన్నాయన్నారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో యు డి ఐ డి వెబ్సైట్లో కొత్తగా బుక్ చేసుకున్న వారికిఫోన్లో మెసేజ్ వచ్చిన తేదీల్లోనూ మీ సేవా కేంద్రాల్లో ఫ్లాట్ బుకింగ్ చేసుకుని మెసేజ్ వచ్చిన తేదీల్లోప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో హాజరుకావాలని కోరారు.

# మూడు నెలల పెళ్లి.. తొలి రాత్రే తగవు.. భార్య రూ.2 కోట్లు డిమాండ్...



బెంగళూర్ (ఆకాంక్ష) : బెంగళూరు నగరంలో పెళ్లయి మూడు నెలలు గడవకముందే భార్య తన భర్తపై సంచలనాత్మక ఆరోపణలు చేస్తూ భారీ మొత్తాన్ని డిమాండ్ చేసిన ఘటన బయటపడింది. ఈ సంఘటన గోవిందరాజ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చిక్మగళూరు జిల్లాకు చెందిన ప్రవీణ్ కె.ఎం. అనే యువకుడు మే 5న చందన అనే యువతిని వివాహం చేసుకున్నాడు. పెళ్లి అనంతరం ఈ జంట బెంగళూరులోని సప్తగిరి ప్యాలెస్లో నివాసం ఉంటూ జీవనం కొనసాగించారు. అయితే తొలి రాత్రి నుంచే ఇరువురి మధ్య విభేదాలు తలెత్తాయి. శారీరక సంబంధం పెట్టుకోలేదనే కారణంతో భార్య భర్తను నిందించడం మొదలుపెట్టిందని ఫిర్యాదులో పేర్కొనబడింది. వైద్యులను సంప్రదించగా ప్రవీణ్ ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు లేవని, కేవలం మానసిక ఒత్తిడి కారణంగా కొంత సమయం అవసరమని వైద్యులు సూచించినట్లు సమాచారం. అయినప్పటికీ భార్య ఆ సలహాను అంగీకరించకుండా గొడవలు పెట్టడం ప్రారంభించింది. మూడు నెలలు గడిచిన తర్వాత పరిస్థితి మరింత ఉద్రిక్తమైందని ప్రవీణ్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. భార్య చందన తనపై ఒత్తిడి పెంచుతూ పరిహారంగా రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వివరించాడు. ఈ డిమాండ్కు ఆమె కుటుంబ సభ్యులు కూడా తోడయ్యారని ఆరోపించాడు. జూన్ 5న చందన బంధువులు దాదాపు 15 నుండి 20 మంది గుంపుగా తన ఇంట్లోకి చొరబడి పెద్దల పంచాయతీ పేరుతో ఒత్తిడి చేసి, చందనకు రూ.2 కోట్ల విలువైన ఆస్తి బదిలీ చేయాలని బలవంతపెట్టారని ప్రవీణ్ పోలీసులకు తెలిపాడు. ఈ విషయం అక్కడితో ఆగక ఆగస్టు 17న మళ్లీ చందన, ఆమె బంధువులు ఇంట్లోకి బలవంతంగా చొరబడి తనపై దాడి చేసి ఆస్తి ధ్వంసం చేశారని, కుటుంబ సభ్యులను కూడా హింసించారని ఆయన ఆరోపించాడు. ఈ సంఘటనలతో విసుగెత్తిన ప్రవీణ్ గోవిందరాజ్ నగర్ పోలీస్ స్టేషన్ను ఆశ్రయించాడు. తనపై జరిగిన దాడులు, బెదిరింపులకు సంబంధించి సీసీటీవీ ఫుటేజ్, వైద్య నివేదికలను పోలీసులకు సాక్ష్యాలుగా సమర్పించాడు. చందనతో పాటు ఆమె కుటుంబ సభ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశాడు. ప్రస్తుతం ఈ కేసుపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. వివాహ జీవితం ప్రారంభం కాని పరిస్థితిలోనే భార్య భర్తపై ఇలాంటి ఆరోపణలు చేసి, పరిహారం పేరుతో కోట్ల రూపాయల డిమాండ్ చేయడం బెంగళూరు నగరంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. కుటుంబ సమస్యలు ఎంత దూరం వెళ్ళితే ఇలాంటి పరిణామాలు వస్తాయో స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. పెళ్లయి మూడు నెలలు పూర్తికాకముందే ఇరువురి మధ్య ఇంతటి విభేదాలు చోటుచేసుకోవడం, వాటి ఫలితంగా ఆస్తి డిమాండ్లు, దాడులు, పోలీస్ ఫిర్యాదులు చోటుచేసుకోవడం సమాజంలో కలకలం రేపే అంశంగా మారింది. ప్రవీణ్ సమర్పించిన సాక్ష్యాలను పరిశీలిస్తున్న పోలీసులు కేసు వివరాలను శోధిస్తూ తదుపరి చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు. ఈ కేసు ఇంకా విచారణ దశలో ఉండగా స్థానికంగా వివాహ జీవితం, కుటుంబ సంబంధాల పటిష్టతపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# అక్రమ పెట్టుబడుల మోసగాళ్ల అరెస్ట్

## - సీసీఎస్ పోలీసుల అదుపులో కోట్లు వసూలు చేసిన స్నేహితులు



నిజామాబాద్(ఆకాంక్ష) : అక్రమ సంపాదనకు అలవాటు పడి ప్రజలను మోసం చేసిన ఇద్దరు స్నేహితులు నిజామాబాద్లో పోలీసులు అరెస్టు చేశారు. అస్మి కాలనీకి చెందిన మొహమ్మద్ మోహిజ్ ఖాన్ మరియు సయ్యద్ అహ్మద్ అమీద్ హుస్సేన్ మూడేళ్లుగా ప్రజల నుండి కోట్లు వసూలు చేసి తమ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (%మీవీ%) కంపెనీ ద్వారా అక్రమ లాభాల నమ్మకంతో పెట్టుబడులు తీసుకుని వచ్చారని సీసీఎస్ ఏసీపీ నాగేంద్ర చారి వెల్లడించారు. ఈ ఇద్దరు నిందితులు 2022%-%23లో 'స్పెయిమ్ ఎవర్ గ్రీన్' అనే కంపెనీ పేరుతో క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాను ప్రారంభించారు. తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే డబ్బు రెట్టింపు అవుతుందని, వాటితో పాటు షేర్ హోల్డర్లుగా ఉంటారన్న నమ్మకం ఇచ్చి ప్రజలను మోసం చేశారు. నిజామాబాద్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల్లో గోప్యంగా సమావేశాలు నిర్వహించి పెట్టుబడులు సేకరించారు. ఏసీపీ నాగేంద్ర చారి వివరించగా, 125 మంది బాధితుల నుండి మొత్తం రూ.8.50 కోట్లు వసూలు చేసినట్లు పోలీసు దర్యాప్తు తెలియజేసింది. నిందితులు ఎక్కువ డబ్బు పెట్టుబడిగా పెట్టిన వారిని థాయిలాండ్, గోవా వంటి ప్రాంతాలకు తీసుకువెళ్ళి మోసపూర్ణ వినోదం కూడా అందించారని తెలిపారు. అంతేకాకుండా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాలలో తమ ఆఫీసులు ఏర్పాటు చేసి ప్రజలను లాక్కోవడం ద్వారా పెట్టుబడులు వసూలు చేశారు. ఈ కేసు నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసుల దృష్టికి వచ్చింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య దేశాల అణుగారుతో సీసీఎస్ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో హాజరు చేసేందుకూ చర్యలు తీసుకుంటున్నట్లు ఏసీపీ వెల్లడించారు. విలేకరుల సమావేశంలో సీసీఎస్ సీఐలు రవీందర్, సురేష్ కూడా పాల్గొన్నారు. పోలీసులు ప్రజలకు అప్రమత్తత ఇస్తూ, ఎలాంటి సందేహాస్పద పెట్టుబడుల్లో కూడా నమ్మకంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు.

**ప్రజల కోసం సూచన:** ఎటువంటి %మీవీ% లేదా క్రిప్టో పెట్టుబడిలో డబ్బు పెట్టేముందు ప్రభుత్వ అధికారుల వెబ్సైట్లు మరియు నిబంధనలను పరిశీలించాలి, అనుమానం ఉన్న వ్యక్తులపై పెట్టుబడి పెట్టకూడదు.



# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై గందరగోళం

## - రాజ్ గోండు సేవా సమితి మండల అధ్యక్షుడు ఆత్రం పరమేశ్వర్ ఆరోపణలు

ఆదిలాబాద్ సెప్టెంబర్ 24 (ఆకాంక్ష): ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని రాజ్ గోండు సేవా సమితి మండల అధ్యక్షుడు ఆత్రం పరమేశ్వర్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని కుమ్రం భీం కాంప్లెక్స్లో, కుమ్రం భీం విగ్రహం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీకి సమాచారం ఇవ్వకుండానే ఇండ్ల మంజూరులు జరిగాయని పరమేశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభలు కూడా నిర్వహించక పోవడంతో పాటు, పంచాయతీ కార్యదర్శులకు కూడా తెలియకుండా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమని దుయ్యబట్టారు. ఈ విషయమై ఇప్పటికే ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, తహసీల్దార్ జాడి రాజా లింగంకు వినతి పత్రం అందజేశామని ఆయన గుర్తు చేశారు. పక్కా ఇళ్లు ఉన్నవారికి, ప్రభుత్వ శాఖలలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులకూ ఇండ్లు మంజూరు చేయడం గమనార్హమని ఆరోపిస్తూ, అర్హులైన పేదల్ని పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ గందరగోళం చోటుచేసుకుందని, తక్షణమే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్ర చతుర్షావ్, సిడం మాల్కు పటేల్, ఆత్రం భీం రావ్ తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ కేంద్రంలో అర్ధరాత్రి బంగారాల సోదాలు

## అదుపులోకి తీసుకున్న ఏసీపీ స్పెషల్ టీం....

నిజామాబాద్, సెప్టెంబర్ 24(ఆకాంక్ష) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి నేతృత్వంలోని స్పెషల్ టీం మూడో టౌన్ పోలీస్స్టేషన్ సహాయంతో అనుమానాస్పద కారు తనిఖీలు నిర్వహించింది. పోలీసుల సమాచారం ప్రకారం, మహారాష్ట్ర ప్రాంతం నుండి అక్రమంగా బంగారం జిల్లాకు తరలిస్తున్నట్లు సమాచారం అందింది. కంటేశ్వర్ బైపాస్ రోడ్డులో ఆ సమాచారం ఆధారంగా వచ్చిన కారును పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా, బిల్లు లేదా అనుమతి లేకుండా ఒక కిలో బంగారం గుర్తించబడింది. పోలీసుల పరిశీలనలో సంబాజీ అనే వ్యక్తి తన స్నేహితుడితో కలిసి ఈ బంగారం మహారాష్ట్ర నుండి నిజామాబాద్కు తరలిస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇద్దరిని అదుపులోకి తీసుకుని, సంబంధిత మూడో టౌన్ పోలీస్స్టేషన్ ఎస్సై హరిబాబు వద్దకు అప్పగించారు. ఎస్సై హరిబాబు ప్రకారం, "బంగారం తరలిస్తున్న వారికీ సరైన అనుమతులు ఉన్నాయా? కొనుగోలు చేసిన ప్రాంతం నుండి బిల్లు పొందారా? లేదా అక్రమంగా తరలిస్తున్నారా?" అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ప్రస్తుతంలో బంగారం ధర ఆకాశాన్ని తాకుతూనే ఉండటంతో, తక్కువ ధరలో మహారాష్ట్ర నుండి బంగారం కొనుగోలు చేసి నిజామాబాద్కి తరలిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అధికారులు ఈ కేసుపై దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

# సదరం స్లాట్ బుక్ చేసుకోవాలి

## - గ్రామీణాభివృద్ధి అధికారి వసంత

జనగామ టౌన్:సెప్టెంబర్:24 : దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ కోసం మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ వసంత తెలిపారు ఈనెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహించే క్యాంపులకు దృష్టిలోపం,గుడ్డి,తల సేమియా,లెప్రసీ, వినికిడి, మూగ,లెప్రసీమెంటల్,ఇ ల్నెస్,ఇంటలెక్చువల్కు కొత్తవి 110 స్లాట్లు ఉండగా రెన్యువల్ 87 స్లాట్లు మొత్తంగా 197 ఉన్నాయన్నారు

# పేదల పక్షాన నిలవడం, సామాజిక న్యాయం సాధించడమే జాగృతి ప్రధాన లక్ష్యం

- పాండురంగా రెడ్డి పోరాటస్ఫూర్తి, త్యాగం తెలంగాణకు స్ఫూర్తిదాయకం
- పాత ఉద్యమ శక్తుల పునరేకీకరణ సమయం వచ్చింది
- తెలంగాణ జాగృతిలో చేరిన రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పాండురంగా రెడ్డి
- ఉద్యమకారుల ఫోరమ్ రూపంలో విస్తృత స్థాయి సమన్వయం
- జాగృతిలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తాం
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత









హైదరాబాద్(ఆకాంక్ష) : తెలంగాణ సమాజ నిర్మాణం కోసం తెలంగాణ జాగృతి కార్యకలాపాలు వేగంగా విస్తరిస్తున్నాయని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాండురంగా రెడ్డి, బీఎస్పీ మల్కాజిగిరి ఇన్‌చార్జి అందుగుల సత్యనారాయణతో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారందరినీ ఆత్మీయంగా ఆహ్వానించి, ఉద్యమస్ఫూర్తితో సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం సాధనలో పాల్గొన్న పాత శక్తులన్నీ ఒక వేదికపైకి రావడం సమయోచితమని, ఆత్మగౌరవంతో కూడిన సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం కొత్త దిశగా ప్రయాణం కొనసాగుతున్నదని వివరించారు. ఆనాటి పోరాటంలో అందరూ ఏకతాటిపైకి వచ్చి రాష్ట్ర సాధనలో విజయాన్ని సాధించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు కొత్త లక్ష్యం సామాజిక తెలంగాణ సాధన కావడంతో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, యువతరం, మహిళలు అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో విశేషంగా కృషి చేసిన పాండురంగా రెడ్డి పాత్రను కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన మీద ఎన్నో కేసులు నమోదైనప్పటికీ వెనుకడుగు వేయలేదని, తన తమ్ముడు యాదయ్య ప్రాణాలు కోల్పోయినప్పుడు కూడా ఉద్యమంపై మరింత అంకితభావంతో ముందుకు సాగారని గుర్తుచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. అలాంటి పోరాటయోధుడు జాగృతి లో చేరడం గర్వకారణమని, ఆయన లాంటి శక్తులు ప్రతి జిల్లాలో జాగృతిలో కలిసిపోతూ ఉన్నారని, దీనివల్ల తెలంగాణ సమాజానికి నూతన శక్తి చేరుతోందని ఆమె తెలిపారు.జాగృతి పునరేకీకరణ వేదికగా మారుతోందని, ఉద్యమకారులు, కళాకారులు, సామాజిక శక్తులు అందరూ జాగృతి వైపు ఆకర్షితులవుతున్నారని కవిత అన్నారు. ఉద్యమకారుల ఫోరమ్ రూపంలో విస్తృత స్థాయి చర్చలు, కార్యక్రమాలు జరగడానికి అవకాశముందని వివరించారు. కళాకారులు కూడా ఉద్యమస్ఫూర్తితో ముందుకు రావడం సమాజానికి ఉత్తేజాన్నిస్తుందని ఆమె భావించారు.పేదల సమస్యల పట్ల జాగృతి ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని కవిత గుర్తు చేశారు. కుత్బుల్లాపూర్ లో పేదల ఇళ్లు కూల్చివేసినప్పుడు మొదటగా వారిని కాపాడటానికి ముందుకొచ్చింది జాగృతియేనని ఆమె స్పష్టం చేశారు. పేదల పక్షాన నిలవడం, సామాజిక న్యాయం సాధించడమే జాగృతి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.జాగృతిలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని కవిత హామీ ఇచ్చారు. ఇలాంటి శక్తులు జాగృతిలో కలిసిపోవడం ద్వారా సామాజిక తెలంగాణ సాధనకు బలమైన పునాది ఏర్పడుతుందని, ఈ పునరేకీకరణతో సమాజానికి మంచి జరుగుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# పెద్దపల్లి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు

పెద్దపల్లి(ఆకాంక్ష) : జిల్లాలో పనిచేస్తున్న అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని రెండు నెలల క్రితం టెలంగాణా యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ఖఔజీ–×జీఖ%) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఆ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించిన కలెక్టర్, బుధవారం జిల్లా విద్యాశాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తర్వుల కాపీని అందుకున్న %ఖఔజీ (×జీఖ%) ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లవర్ఝుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ పోతరాజు సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, రవికిరణ్ తదితరులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా విద్యాధికారి మాధవిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధ్యక్షులు వంశీ విద్యానంద్ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీ కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయానికి సహకరించిన జిల్లా కలెక్టర్‌తో పాటు డీఈవో మాధవికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులు, ట్రస్మా ప్రతినిధులు కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించి, కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అందించాలని కోరారు.ఈ ఉత్తర్వులు వెలువడటంతో పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల కుటుంబాల్లో హర్షం వ్యక్తమవుతోంది.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER (FAC):: PEDDAPALLI
Present: Smt. D.Madhavi, M.A, B.Ed.

Rc.No.1573/B2/2019 Date:24.09.2025.

Sub: School Education – Education to the children of Accredited, working Journalists of Peddapalli district – certain instructions issued to the management of Private recognized institutions to provide 50% fee concession for the academic year 2025-26 – Orders issued – Reg.

Ref: 1. Representation of the President of Telangana Union of Working Journalists Union (TUWJ-IJU), Peddapalli, dated: 11.06.2025.
2. Representation of the President of Democratic Journalists Federation, Peddapalli, dated: 17.06.2025.
3. Note approval of the District Collector, Peddapalli, dated: 24.09.2025.

********

All the Correspondents of Private Recognized Schools of Peddapalli district are hereby informed that, vide reference 1st and 2nd cited, the President of Telangana Union of Working Journalists (TUWJ-IJU) and Democratic Journalists Federation submitted appeals to the District Educational Officer, Peddapalli to provide 50% fee concession to the children of Journalists studying in Private Recognized Schools in Peddapalli district as they were unable to pay the fee to their children as they are living below poverty line.

Accordingly, in the reference 3rd cited, orders were issued to all the Correspondents of Private Schools to provide 50% fee concession to the children of Accredited, working Journalists in Peddapalli district on Humanitarian grounds for the academic year 2025-26.

Sd/- D.Madhavi
District Educational Officer (FAC)
Peddapalli

To
All the Correspondents of Private recognized School in the district.
All the Mandal Educational Officers in the district for necessary action.
Copy to the President of Telangana Union of Working Journalists (TUWJ-IJU) and Democratic Journalists Federation.
Copy submitted to the District Collector, Peddapalli in favour of kind information.

//t.c.f.b.o.//

Superintendent.

Scanned with OKEN Scanner

# సింగరేణి కార్మికుల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోంది

- కార్మికులు రక్తం చెమటలతో సాధించిన లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుంది
- మీడియా సమావేశంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని (ఆకాంక్ష) : సింగరేణి కార్మికుల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం విధానాలను ఎత్తి చూపుతూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి లాభాల వాటా పంపిణీ విషయంలో ప్రభుత్వం అంకెల గారడీ చేస్తోందని స్పష్టం చేశారు. కార్మికులు రక్తం చెమటలతో సాధించిన లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని ఆరోపించారు.గత ఏడాది నుంచి అభివృద్ధి పేరిట పక్కన పెట్టిన వేలాది కోట్ల రూపాయల వివరాలను ప్రభుత్వం దాచిపెడుతోందని, వెంటనే వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో మోసగించి, కార్మికుల భవిష్యత్తును కుంభకోణాల బారిన పడేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికులు చేసిన త్యాగాలు, వారి కృషిని గుర్తించి, సరైన లాభాలను పంచడం బదులు ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం అంకెల గారడీ చేస్తోందని మండిపడ్డారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పడేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాల కల్పన, మెరుగైన వైద్య సదుపాయాలు, సురక్షిత వాతావరణం వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బదులు కొత్త కొత్త వాగ్దానాలతో మభ్య పెడుతోందని ఆరోపించారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని కోరుతూ, ఆ హామీలు అమలుకాకపోతే ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడానికి ప్రయత్నిస్తే తీవ్రస్థాయి పోరాటం జరుగుతుందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కులను ఒక్కొక్కటిగా హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా ఎదిరిస్తామని ఆయన తెలిపారు.ప్రజలు, కార్మికులు కలిసి పోరాడితే ఏ ప్రభుత్వం అయినా తలవంచక తప్పదని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం కేవలం కార్మికుల కోసమే కాదు, సింగరేణి భవిష్యత్తు కోసం జరుగుతోందని, న్యాయం సాధించే వరకు ఈ పోరాటం ఆగదని చందర్ స్పష్టం చేశారు.

# పెద్దపల్లి లో ఎమ్మెల్యే విజయరమణ రావు శంకుస్థాపనలు

- ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ





పెద్దపల్లి(ఆకాంక్ష) : పెద్దపల్లి మండలం అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు బుధవారం పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.28 లక్షల నిధులతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఇండ్ల నిర్మాణాలకు ప్రతీకాత్మకంగా ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, "బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తామంటూ వాగ్దానం చేసి వంచించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేయడం జరుగుతోందని అన్నారు. అందుగులపల్లి నుండి దేవునిపల్లి వరకు బీటీ రహదారి నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే రెండు లక్షల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ సదుపాయం రూ.10 లక్షలకు పెంపు, వడ్ల కొనుగోలులో కటింగులు లేకుండా మద్దతు ధర, సన్నవడ్లకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ప్రజల సంక్షేమం కోసం తాను 24 గంటల్లో 18 గంటలు కష్టపడుతున్నానని ఎమ్మెల్యే విజయరమణ రావు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం మరింత వేగంగా ముందుకు సాగుతుందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపండు సంపత్, బొక్కలా సంతోష్, అర్ర్యాటి సంతోష్, దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మణ్, అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య అందించాలి

**- పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**- మంథని, రామగిరి మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి(ఆకాంక్ష) : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని,రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జేబిఎస్ స్కూలు, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ , బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు.మంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు.గురుకుల



పాఠశాలలో డార్మటరీ మరమతు పనులు చేపట్టాలని , లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్లి గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు - ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నర్సాపూర్, సెప్టెంబర్ 24(ఆకాంక్ష) : నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నెంబర్ 545 ద్వారా రూ. 15 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గత వారం రోజుల క్రితం ప్రిన్సిపల్ సెక్రటరీతో నిధుల విడుదలపై చర్చించారని తెలిపారు. నర్సాపూర్ మాజీ కౌన్సిలర్లు తన వద్దకు పంపిన ప్రపోజల్స్‌ను ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించడం జరిగిందని, వీరు వారం రోజులలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ప్రకారం నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు విడుదల చేయబడినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వివరించారట, నర్సాపూర్ మున్సిపాలిటీలోని 15 వార్డుల సమస్యలను ఈ నిధులతో రహదారులు, కాలువలు, నీటి సౌకర్యాలు, వీధి లైట్లు, మౌలిక వసతుల మెరుగుదలకు వినియోగిస్తారని తెలిపారు. అలాగే, రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకువస్తానని ఎమ్మెల్యే చెప్పారు.నర్సాపూర్ వాసులకు మరింత సౌకర్యాలను అందించే దిశగా ఈ నిధుల వినియోగం ఇప్పటికే పథకాల రూపంలో ప్రారంభమవ్వనున్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

# పోలీసుల దౌర్జన్యంపై ఆందోళన...

**- సాయి సిద్దు కుటుంబానికి మద్దతు డిమాండ్**



నల్గొండ (ఆకాంక్ష) : ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలిసి కొత్తపేట తండాలో యూరియా ధర్నాలో పాల్గొన్న గిరిజన రైతు సాయి సిద్దు ఇంటికి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేరి పరిస్థితిని పరిశీలించారు. జగదీశ్ రెడ్డి పోలీసుల దౌర్జన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం ధర్నా చేసిన సాయి సిద్దును పోలీసులు అక్రమంగా కొట్టినట్లు తెలిపారు. "ఇంత దారుణం ఏకగ్రీవంగా ఎదురవుతుందా? పోలీసులు విచక్షణ రహితంగా కొట్టారు. అసలు దోషులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని తెలిపారు.అతను ఎస్పీలను కూడా కాంగ్రెస్ నాయకుల్లాగా వ్యవహరిస్తున్నారని, అమాయకులను కేసుల్లో ఎక్కించి కొడుతున్నారని, యూరియా ఇవ్వలేని ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రారంభమైందని గమనించారు. జిల్లాలో యూరియాకు సంబంధించిన ఘర్షణలలో గాయపడి ఒక గిరిజన మహిళ మరణించిందని, అయినప్పటికీ ప్రభుత్వానికి సిగ్గు లేదని ఆయన విమర్శించారు.కాగా, జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, మిర్యాలగూడలో లారీలను పక్కదార్లలో పెట్టారని, ఎమ్మెల్యేలే ఈ దందా నిర్వహిస్తున్నారని కచ్చితంగా అన్నారు. సాయి సిద్దు కుటుంబానికి మద్దతుగా ఉండాలని, వారిని దిక్కెవరు అని, పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# కీసరలో ప్రేమ వివాహం వివాదం...

**- తల్లిదండ్రులు కూతురును బలవంతంగా తీసుకెళ్తూ దాడి**

**- సీసీ కెమెరాల్లో రికార్డు: కిడ్నాప్**

**- కుటుంబ సహాయంతో కూతురి కళ్లలో కారం చల్లి ఎత్తుకెళ్ళిన వైనం**



మేడ్చల్ మల్కాజిగిరి(ఆకాంక్ష) : కుటుంబ సవాళ్లు, ప్రేమ మరియు మానవీయ హక్కుల సంక్లిష్టత మధ్యన ఓ యువతిని తల్లిదండ్రులు బలవంతంగా కిడ్నాప్ చేసిన ఘోర ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారింది.కీసర గ్రామానికి చెందిన బాల నర్సింహ్, మహేశ్వరి దంపతుల కుమార్తె శ్వేత మరియు అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ మధ్య ప్రేమ సంబంధం నెలకొంది. వారి ప్రేమను బట్టి యవ్వనం గొప్ప ఆశలతో ఎదురుచూసింది. అయితే, శ్వేత కుటుంబసభ్యులు ఈ ప్రేమను అంగీకరించరన్నారు. దీని నేపథ్యమే కారణమై శ్వేత, వారి ఇష్టం లేకుండా, నాలుగు నెలల క్రితం ప్రవీణ్‌తో వివాహం చేసుకున్నారు. పెళ్లి తరువాత శ్వేత తన సఖుల ఇంట్లోనే నివసించేది.కానీ, తమకు ఇష్టం లేని వివాహం కాబట్టి కోపంలో ఉన్న శ్వేత తల్లిదండ్రులు బుధవారం తెల్లవారుజామున ప్రవీణ్ ఇంటికి చేరుకుని శ్వేతను బలవంతంగా తమ ఇంటికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. కుటుంబసభ్యుల సాయంతో శ్వేతను కళ్లలో



కారం చల్లి, బట్టలతో కట్టి కారు లోకి ఎక్కించి తీసుకెళ్లారు. ఈ ప్రయత్నాన్ని ఆపేందుకు ప్రయత్నించిన ప్రవీణ్ మరియు అతని కుటుంబసభ్యులపై వారు నాకర్రలతో దాడి చేశారు. ఈ దారుణ ఘటన కీసర గ్రామంలోని సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డైంది. ఘటన గురించి ప్రవీణ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు, సంఘసంస్థలు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవీయ హక్కులను, వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించే ఈ సంఘటనపై సమాజం, పోలీసులు సముచిత చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ఈ ఘటన యువతుల హక్కుల పరిరక్షణ, కుటుంబంలోని తర్కాలు, ప్రేమ సంబంధాల పట్ల సమాజంలో నెలకొన్న అవగాహనలపై ఒక గంభీరమైన కాంతి ఆవిష్కరిస్తుంది.



# విద్యార్థుల్లో స్వచ్ఛతా అవగాహన పెంపొందింపు....

**- మానవహారం కార్యక్రమం**



గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి బుధవారం గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనారోగ్యాలు దరిచేరకుండా ఉంటాయని వివరించారు. అలాగే చెత్తను రీసైక్లింగ్ చేయడానికి తడిచెత్త, పొడి చెత్త వేరు చేయడం వంటి పద్ధతులను వివరించి, విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సానిటరీ జవాన్ అశోక్, ఎకో వారియర్స్ ప్రతినిధులు శివకృష్ణ, కరుణాకర్, మహేందర్, కళాశాల అధ్యాపకులు మరియు మెప్మా ఆర్ పి లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్ %-% ఏక్ ఘంట %-% ఏక్ సాత్" నినాదంతో గురువారం ఉదయం గోదావరి పుష్కర ఘాట్ వద్ద శ్రమదానం కూడా నిర్వహించనున్నారు.



# ములుగు రోడ్డులోని ఏటీసీ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ, సెప్టెంబర్ 24(ఆకాంక్ష) : ములుగు రోడ్డులోని ఐటీఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, అవసరమైన సదుపాయాలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ములుగు రోడ్డులోని ఐటీఐ ప్రాంగణంలో నిర్మాణం పురోగతిని స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా ఏటీసీకి వెళ్లే అంతర్గత రహదారిని కూడా పరిశీలించి, భవన నిర్మాణ పనులు, అప్రోచ్ రోడ్ నిర్మాణం గురించి అధికారులను, గుత్తేదారుతో మాట్లాడి సమగ్ర సమాచారం పొందారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, ఏటీసీ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉండేలా భవన పనులను తక్షణమే పూర్తి చేయాలని, అప్రోచ్ రోడ్‌ను వచ్చే వారం రోజుల్లో పూర్తిచేయాలని గుత్తేదారుకు స్పష్టంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బాలుర ఐటీఐ ప్రిన్సిపల్ ఎం. చందర్, హనుమకొండ ఐటీఐ ప్రిన్సిపల్ జి.సక్రు, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఏటీసీ ప్రారంభం తర్వాత విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ అందించడం ద్వారా ప్రాంతీయ విద్యావికాసానికి కొత్త దశ ప్రారంభమవుతుంది.

# పేద రైతుల భూములు ఆక్రమణకు ప్రయత్నం


- గుండాలను పెట్టి రైతుల పంటలు ధ్వంసం
- విసునూరురామచంద్రారెడ్డి అవతారం ఎత్తిన పొట్లపల్లి కళాధర్ రావు కుటుంబం
- సిపిఎం బృందం పర్యటనలో వెలుగులోకి వచ్చిన దౌర్జన్యాలు
- బాధితులకు అండగా ఉంటామని సిపిఎం జిల్లా కమిటీ



జనగాం జిల్లా,రఘునాథ్ పల్లి, సెప్టెంబర్ 24 (ఆకాంక్ష న్యూస్): రఘునాథ్ పల్లి మండలం అశ్వరావు పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 217 లో 11.12 ఎకరాల 12 గుంటల వ్యవసాయ భూమి. మండల ఎల్లయ్య మండల వెంకటయ్య కుటుంబం గత 70 సంవత్సరాలుగా నాలుగు తరాల నుండి వ్యవసాయం చేసుకొని పేద కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల నుంచి ఈ భూమిని కళాధర్ రావు కుటుంబం అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు . బాధితులు సిపిఎం జిల్లా కమిటీని ఆశ్రయించగా బుధవారం రోజున సిపిఎం బృందం అశ్వరావు పల్లి గ్రామంలో రైతులకు సంబంధించి భూమిని పరిశీలించడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పంటను దోచుకోవడానికి వచ్చిన విస్ణునూర్రామచంద్రారెడ్డి కథలాగా ఉందని కనుక రెడ్డి అన్నారు. 70 సంవత్సరాలుగా పేద రైతులు సాగు చేసుకుంటున్న భూమిని 217సర్వే నెంబర్ తో సంబంధంలేని కళాధర్ రావు కుటుంబం పేద రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి పంటలను ధ్వంసం చేస్తూ పైపులను నరికి వేస్తూ కరెంటు స్టార్టర్లు ధ్వంసం చేస్తూ గుండాలని పెట్టి మహిళలపై రైతులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ మాకు జూపల్లి కృష్ణారావు బంధువని రాష్ట్ర ప్రభుత్వంలో చాలామంది పెద్దలు మాకు అండగా ఉన్నారని మా దగ్గర గన్ను ఉన్నదని బెదిరింపులకు పాల్పడుతూ దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. ఈ దాడులు దౌర్జన్యాలపై పోలీసులు సరైన పాత్ర పోషించడం లేదన్నారు. ఈ భూములు వదిలిపెట్టి పోకపోతే దసరా లోపు మిమ్ములను చంపేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు సిపిఎం బృందానికి మీడియాకి చెప్పడం జరిగింది. సర్వే అధికారులు కళాధర్ రావుకు సహకరించే పద్ధతిలో వ్యవహరించారన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు ఇట్టి విషయంలో స్పందించి సర్వే చేయించి పేదలకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు బెదిరింపులకు పాల్పడుతున్న కళాధరరావు కుటుంబంపై పోలీసు వారు సరైన చర్యలు తీసుకొని బాధితులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పేద రైతుల పక్షాన జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు బొట్లశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మండల నాయకులు పొదల నాగరాజు పొదల లవ కుమార్ కదారి ఆంజనేయులు కదారి ఐలయ్య శాగా సాంబరాజు మీసరగండ్ల నరసయ్య కొలెపాక బుచ్చయ్య నీళ్ల శ్రీనివాస్ సుక్కాల చిన్న సమ్మయ్య అనిల్ సాంబరాజు రమేష్ మరియు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు గాయత్రిమాత అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు





వరంగల్,భద్రకాళి టెంపుల్/ సెప్టెంబర్ 24 (ఆకాంక్ష న్యూస్):వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మవారిని గాయత్రిమాత గా అలంకరించారు. సాధనలో మూడవ మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం. సాధకుని యొక్క జాతకాన్ని పరిశీలించి ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరిస్తుందో నాలుగైదు చక్రాలు వేసి మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నాగాయత్ర్యాపరం మంత్రం నామాతః పరదైవతం అని శాస్త్ర వచనం. సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి. గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది. అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణులవడానికి ఉపకరిస్తుంది. ఈ రోజు అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో సింహవాహన సేవ, సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో గజవాహన సేవ:లో పూజారాధనలు జరిపారు. రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లెలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసూరీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదిలకలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్ర ఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టిపీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపోతాయి. మహిషమర్ధిని క్రమంలో ఆరాదింపబడిన అమ్మవారు సాధకుడిలోని దుర్మదములను అణచివేసి జాడ్యాన్ని తొలగించి సాధన సక్రమంగా కొనసాగేలా చేస్తుందని శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు తెలిపారు.ఈ రోజు అమ్మవారి విశేష అలంకరణకు శ్రీ దుగ్యాల మనోహర్ రావు పద్మ దంపతులు నిహారిక అభిషేక రావు తదితరులు ఉభయ దాతలు వ్యవహరించారు. పూజనంతరం ఉభయ దాతలకు శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. దేవాలయ చైర్మన్ మరియు ధర్మకర్తలు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు మంచినీటి సౌకర్యం మరియు మధ్యాహ్న భోజనం చేశారా ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయమును సందర్శించిన భక్తులందరికీ శ్రీ భద్రకాళి సేవా సమితి కన్వీనర్ శ్రీ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రాత్రి అశేష అన్నదానం నిర్వహించారు.ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో కూడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు.సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

# కరీంనగర్ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నాం

కరీంనగర్, సెప్టెంబర్ 24 : హుస్నాబాద్ నియోజకవర్గం సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి పనిచేస్తున్నట్లు రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకరిస్తున్నారని చెప్పారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బండి సంజయ్ ఆహ్వానం మేరకు పొన్నం ప్రభాకర్ కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో కలిసి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 18 ఏళ్లుగా అమ్మవారి మాల వేసుకుని మహా శక్తి ఆలయంలో సర్వేజనా సుఖినోభవ (అందరూ బాగుండాలి) దీక్ష చేపట్టి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బండి సంజయ్ ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు అని పేర్కొన్న పొన్నం ప్రభాకర్ సహృద్భావ వాతావరణంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రిగా ఉన్నందున హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏ సమస్య ఉన్నా బండి సంజయ్ దృష్టికి తీసుకెళుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. తామిద్దరం(బండి సంజయ్, పొన్నం ప్రభాకర్) విద్యార్థి సంఘం నుండి ఎదిగిన నేతలమని, ప్రజల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని చెప్పారు. జిల్లా అభివృద్ధిలో మా పాత్ర ఉండేలా పనిచేస్తున్నామని వివరించారు.

# బతుకమ్మ ఉత్సవాలు... బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం

- భారీగా ఏర్పాట్లు చేయండి: సిఎస్ ఆదేశం



హైదరాబాద్,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 24 : ఈనెల 29 న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే భారీ బతుకమ్మ కార్యక్రమంతో పాటు, 26న రాష్ట్ర ముఖ్యమంత్రిచే బతుకమ్మకుంట ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. 29న నిర్వహించే కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, అంబర్ పేట్ లో ప్రభుత్వం పునరుద్ధరించిన బతుకమ్మ కుంటను రాష్ట్ర ముఖ్యమంత్రి 26 న ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో హాజరవుతున్నందున తగు ఏర్పాట్లను చేపట్టాలని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వానాలను ప్రజాప్రతినిధులు, వీఐపీ లకు సకాలంలో పంపించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. సాయంత్రం 4 గంటల నుండే పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ కుంటకు చేరుకునే అవకాశము న్నందున శానిటేషన్, తగు బందోబస్తు, తాగునీటి సదుపాయం తదితర మౌలిక సదుపాయా లను కల్పించాలని అన్నారు. అదేవిధంగా, 29 న సరూర్ నగర్ స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గిన్నెస్ బుక్ రికార్డ్ బతుకమ్మ కార్యక్రమంలో దాదాపు 10 వేలకు పైగా మహిళలు బతుకమ్మలతో హాజరవుతారని వెల్లడించారు. సరూర్ నగర్ స్టేడియంలోనూ మహిళలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు-తో పాటు స్టేజి ఏర్పాట్లు, విద్యుదీకరణ, శానిటేషన్ లను చేపట్టాలని రామకృష్ణా రావు స్పష్టం చేశారు. వీటితో పాటు, 27న ట్యాంక్ బండ్‌పై సాయంత్రం బతుకమ్మ కార్నివల్, 29న పీపుల్స్ ప్లాజా, 30న ట్యాంక్ బండ్‌పై పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశామని టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, నగర పోలీస్ కమిషనర్ సి.వీ. ఆనంద్, ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హరిచందన, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ ప్రియాంక పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కలిసికట్టుగా నడుద్దాం

- నాకు ధన్యవాదాలు వద్దు... మీకే కృతజ్ఞతలు
- గన్నేరువరం మండల ప్రజలు, ఎమ్మెల్యే కవ్వంపల్లితో
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, సెప్టెంబర్ 24 : మానేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషిచేసి రూ. 77 కోట్లు మంజూరు చేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి బుధవారం మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, గన్నేరువరం మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో బండి సంజయ్ కుమార్‌ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ధన్యవాదాలు తెలియజేసిన వారందరికీ తిరిగి కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరి సహకారంతోనే నేడు మానేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమయిందన్నారు. ప్రజల బలమైన కోరిక, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పట్టుదల నన్ను ముందుకు నడిపించాయని, ఆ దిశలోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి పలుమార్లు వంతెన నిర్మాణం కోసం విజ్ఞప్తి చేసి రూ.77 కోట్లు సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి పనుల కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని బండి సంజయ్ కోరారు. ముఖ్యంగా గన్నేరువరం మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దశాబ్దన్నర కాలంగా మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పోరాడుతున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. ఐక్య కార్యాచరణ సమితి పేరుతో మండల ప్రజలంతా ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లుసహా అనేక ఉద్యమాలు నిర్వహించారు. తొలిసారి ఎంపీగా పోటీ చేసే సమయంలో బండి సంజయ్ కుమార్ వారి ఉద్యమానికి బాసటగా నిలిచారు. గెలిస్తే బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లుగా ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, కేంద్రంలో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావడంతో మళ్లీ ఈ అంశం తెరపైకి వచ్చింది.స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసంపలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చేశారు. కేంద్రం వద్దకు ప్రతిపాదనలు రాగానే కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయరహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని,ఆశాఖ ఉన్నతాధికారు లను పలుమార్లు కలిసి గన్నేరు వరం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు.

# ఆరోగ్యం

## ఉదయాన్నే ఈ 7 పనులు చేస్తే చాలు.. ఫాస్ట్‌గా కోటీశ్వరులు అయిపోతారు!, ఆరోగ్యం కూడా!



జీవితంలో విజయం సాధించాలంటే మనస్సులో పాజిటివ్ ఆలోచనలు, ప్రేరణ ఉండటం ఎంతో అవసరం. మన చుట్టూ పాజిటివ్ వ్యక్తులు ఉన్నా.. మన మనసులో మంచి ప్రేరణ లేకపోతే మనం ముందుకు వెళ్ళలేం. మనస్సులో సానుకూల భావనలు ఉన్నప్పుడు, ఏ సమయంలోనైనా మనం కష్టాలు ఎదుర్కొన్నా వాటిని అధిగమించి విజయం సాధించగలుగుతాం. మీరు నిరంతరం చెడు ఫలితాలు వస్తున్నా, వాటిని ఎక్కువగా ఎదుర్కొంటుంటే.. ఈ 7 మార్నింగ్ హాబిట్స్‌ను మీ రోజు ప్రారంభంలో చేసేయండి. ఈ అలవాట్లు మీ మనస్సులో సానుకూల ఆలోచనలు జలగపెడతాయి, మరియు మీరు మీరే ప్రేరణను పొందగలుగుతారు. తద్వారా మీరు అనుకున్న పనులన్నిటినీ పూర్తి చేయగలుగుతారు. ఆ హ్యాబిట్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం..

1. దేవుడిని మొక్కడం: నిద్రలేచిన వెంటనే, మీ రోజు దేవుడికి మొక్కడం, మొక్కులు చెల్లించడం ద్వారా ప్రారంభించండి. కొంతమంది మంచం నుంచి దిగడమే ఆలస్యం వారికి ఎక్కడ లేని అలసట వచ్చేస్తుంది. బద్ధకంతో కూర్చుండిపోతారు. అందుకే ప్రతిరోజూ తమ తమ రోజును ప్రారంభించే ముందు దేవుడి ఫోటో ముందు నిల్చొని వారిని మొక్కి రోజును ప్రారంభించండి, మీ రోజు అద్భుతంగా మారుతుంది.

2. వ్యాయామం చేయడం ప్రతి రోజూ ఉదయం 5 నిమిషాల వ్యాయామంతో ప్రారంభించడం మంచిది. ఇది మీ శరీరానికి, మనస్సుకు మంచిది. అలాగే మీ జీవితంపై సానుకూలమైన ప్రభావం చూపిస్తుంది. కాలక్రమంలో, మీరు ఈ వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకుంటారు, అది మీరు 30 నిమిషాల వరకు కొనసాగించగలుగుతారు.

3. నీరు తాగడం నిద్రలేచిన తర్వాత నీరు తాగడం ఎంతో ముఖ్యం. 7-8 గంటలు నిద్ర పోయిన తర్వాత శరీరానికి శక్తి చాలా అవసరం. ఆ శక్తి పొందడానికి మంచి మార్గం నీరు తాగడం. దీని వల్ల మీ మెటాబాలిజం పెరుగుతుంది. శరీరంలో ఉన్న టాక్సిన్స్ తొలిగిపోతుంది. కాబట్టి, ఉదయం టీ లేదా కాఫీ తీసుకోవడానికి ముందు నీరును తాగి మీ రోజును ప్రారంభించండి.

4. చేయాల్సిన పనులు లిస్ట్ చేసుకోండి

ఉదయం కలిగిన సానుకూల శక్తితో, ఆ రోజు చేయాల్సిన పనులను జాబితా చేయండి. అవి మీకు ఆ రోజు మైలురాయిలను చేరుకునేందుకు ప్రేరణను ఇస్తాయి. 5. ఫోన్‌ను దూరంగా ఉంచండి ఉదయం లేచిన వెంటనే, మీ మొబైల్, ల్యాప్టాప్ లేదా టీవీ నుంచి దూరంగా ఉండండి. గడియారాన్ని చూసి సమయాన్ని చూసుకోండి. ఫోన్ పట్టుకోవడం వల్ల మీరు అనవసరమైన మెసేజ్లు, మెయిల్స్ లేదా సోషల్ మీడియా అప్ డేట్స్‌తో సమయాన్ని వృథా చేస్తారు, అలాగే ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుంది.

6. ఆరోగ్యకరమైన అల్పాహారం ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం ముఖ్యమైనది. ఉదయం పండ్లు, గింజలు, మొలకెత్తిన గింజలు వంటి ఆహారాలు తీసుకుంటే శరీరానికి మరియు మెదడుకు మంచి శక్తి అందుతుంది, తద్వారా మీరు మొత్తం రోజు పనిచేసే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. 7. ప్రస్తుత పనిలో దృష్టి సారించండి మీరు చేస్తున్న పనిని పూర్తి మరిచిపోకుండా దృష్టిని కేంద్రీకరించండి. ఇతర ఆలోచనలు మీ మనస్సులోకి రానివ్వకండి. దీనివల్ల మీరు పనిని సరిగ్గా పూర్తి చేయగలుగుతారు, సమయం వృథా చేయకుండా కచ్చితంగా మీరు విజయం సాధించగలుగుతారు. ఈ 7 అలవాట్లు మీ మనస్సులో సానుకూల ఆలోచనలన్నింటిని పెంచుతూ, విజయాన్ని సాధించడంలో మీకు సహాయం చేస్తాయి.

## పురాతన రాజులు మటన్‌ను ఇలాగే వండుకొని తినేవారు

హైదరాబాద్ అంటే మనందరికీ గుర్తుకొచ్చేది బిర్యాని, ఇరానీ చాయ్ మాత్రమే. దీంతో పాటూ రకరకాల చూడముచ్చటైన ప్రదేశాలు అనేకం ఉంటాయి. అలాగే హైదరాబాద్ అంటే గుర్తుకొచ్చేది చరిత్ర, ఆ చరిత్రలో దాగి ఉన్న ఎన్నో రకాల వంటలు కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే హైదరాబాద్‌లో పురాతన కాలం నుంచి వారసత్వంగా వస్తున్న ఎన్నో రకాల వంటకాలు ఉన్నాయి. ఇవి ప్రపంచ వ్యాప్తంగా కూడా చాలా ప్రాముఖ్యతను సంపాదించుకున్నాయి. అలాంటి వాటిల్లో ఒకటే బిర్యాని, ఇంకొకటి పత్తర్ కా ఘోష్. హైదరాబాదీ బిర్యాని గురించి మనందరికీ తెలిసిందే. దానిని ఎలా చేసుకోవాలో కూడా తెలుసు. కానీ చాలా మందికి పత్తర్ కా ఘోష్ ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో ఈ పత్తర్ కా ఘోష్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఏ విధంగా దానిని చేసుకోవాలి అనేది తెలుసుకుందాం.

పత్తర్ కా ఘోష్ తయారు చేయడానికి కావలసిన పదార్థాలు: మటన్ లేదా గొర్రె మాంసం పెరుగు అల్లం వెల్లుల్లి పేస్ట్ పసుపు కారం ధనియాల పొడి గరం మసాలా ఉప్పు నూనె.

పత్తర్ కా ఘోష్ తయారీ విధానం: మాంసాన్ని చిన్న ముక్కలుగా కట్ చేయాలి. పెరుగు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు వేసి మాంసాన్ని బాగా కలపాలి. ఒక పెద్ద రాయిని బాగా వేడి చేయాలి. నూనె రాసి మాంసం ముక్కలను రాయిపై వేసి కాల్చాలి. మాంసం బాగా ఉడికిన తర్వాత, దాన్ని సర్వ్ చేయాలి. ప్రత్యేకత:



పత్తర్ కా ఘోష్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ఇది రాతిపై వండటం వల్ల దీనికి ఒక ప్రత్యేకమైన రుచి వస్తుంది. అంతేకాకుండా, ఇది చాలా ఆరోగ్యకరమైన వంటకం. ఇందులో నూనె చాలా తక్కువగా ఉపయోగిస్తారు.

ఆరోగ్య ప్రయోజనాలు: మాంసంలో ప్రోటీన్ ఉంటుంది, ఇది శరీర కణాల నిర్మాణానికి మరియు మరమ్మత్తుకు అవసరం. ఇందులో ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది. జింక్ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. విటమిన్ బి12 నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. పత్తర్ కా ఘోష్‌లో నూనె తక్కువగా ఉండటం వల్ల ఇది ఆరోగ్యకరమైన వంటకం. హైదరాబాద్‌లో పత్తర్ కా ఘోష్ ప్రత్యేకమైన వంటకం. పాతబస్తీలో దీనిని ప్రత్యేకంగా తయారు చేస్తారు. పర్యాటకులు హైదరాబాద్ వచ్చినప్పుడు, ఈ వంటకాన్ని తప్పకుండా రుచి చూస్తారు. అలాగే ఈ ఆహారాన్ని తక్కువగా తినాలి. అధిక మొత్తంలో తీసుకుంటే ఎన్నో రకాల సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

తెలుగు వంటలు

## నార్త్ ఇండియా ఫేమస్ డెజర్ట్ ఇదే..

### సమ్మర్ లో తింటే అదిరిపోతుంది,ఎలా చేయాలంటే



నార్త్ ఇండియాలో చాలా పాపులర్ డెజర్ట్ లలో రబ్డీ ఒకటి. ఇది పాలును చాలా సేపు మరిగించడం ద్వారా తయారుచేస్తారు. దీనిని సాధారణంగా యాలకులు, కుంకుమ పువ్వు, వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌తో అలంకరిస్తారు. రబ్డీ తన ప్రత్యేకమైన రుచి కారణంగా చాలా మందికి ఇష్టమైన స్వీట్ గా మారిపోతుంది. దీనిని నేరుగా తినవచ్చు లేదా గులాబ్ జామున్, జలేబీ, మాల్పువా వంటి ఇతర స్వీట్లతో కలిపి ఆస్వాదించవచ్చు. రబ్డీని ఇంట్లోనే ఈజీగా తయారుచేయడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

రబ్డీ తయారీకి కావలసిన పదార్థాలు పాలు - 1 లీటరు (ఫుల్ ఫ్యాట్ పాలు) చక్కెర - 4-5 టేబుల్ స్పూన్లు యాలకుల పొడి - 1/4 టీ స్పూన్ కుంకుమ పువ్వు బాదం పిస్తా జీడిపప్పు.

రబ్డీ తయారీ విధానం -ముందుగా అడుగు మందంగా ఉండే గిన్నె లేదా కడాయి స్టవ్ మీద పెట్టి అందులో పాలు పోసి మీడియం మంట మీద మరిగించండి. పాలు పొంగి రాకుండా మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి.

-పాలు మరుగుతున్నప్పుడు దానిపై మీగడ (%ఎతీము్ఎ%) ఏర్పడుతుంది. దానిని గరిటెతో తీసి గిన్నె అంచులకు అంటించండి. -మంటను తగ్గించి పాలను నెమ్మదిగా మరిగించడం కొనసాగించండి. పాలు వాటి అసలు పరిమాణంలో సగానికి లేదా మూడవ వంతుకు వచ్చే వరకు మరిగించాలి. ఇందుకు సుమారు 45 నిమిషాల నుండి 1 గంట వరకు పట్టవచ్చు. -పాలు చిక్కబడిన తర్వాత చక్కెర వేసి పూర్తిగా కరిగిపోయే వరకు మరిగించండి. -తర్వాత అందులో యాలకుల పొడి, కుంకుమ పువ్వు వేసి కలపండి. కుంకుమ పువ్వు రంగు, సువాసన రబ్డీకి వస్తాయి. -చివరగా తరిగి పెట్టుకున్న డ్రై ఫ్రూట్స్ బాదం, పిస్తా, జీడిపప్పు వేసి కలపండి. కొద్దిగా డ్రై ఫ్రూట్స్ గార్నిష్ కోసం ఉంచవచ్చు. -రబ్డీ కావలసిన చిక్కదనానికి వచ్చిన తర్వాత మంటను ఆపివేయండి. అది చల్లారిన తర్వాత మరింత చిక్కబడుతుంది. -రబ్డీని పూర్తిగా చల్లారనివ్వండి, ఆపై ఫ్రిజ్‌లో కనీసం 2-3 గంటలు ఉంచండి. చల్లగా తింటే రబ్డీ మరింత రుచిగా ఉంటుంది. - తినే ముందు మిగిలిన డ్రై ఫ్రూట్స్‌తో గార్నిష్ చేయండి.

## నార్త్ ఇండియా స్పెషల్ 'వెజ్ హాండీ దివానీ'..మాటల్లో వర్ణించలేని టేస్ట్,ఎలా చేయాలంటే



వెజ్ దివానీ హాండీ తయారీకి కావలసిన పదార్థాలు క్యారెట్ - 1 బంగాళాదుంప - 1 కాలీఫ్లవర్ ముక్కలు - 1 కప్పు పచ్చి బఠానీలు - 1/2 కప్పు క్యాప్సికమ్ ముక్కలు - 1/2 కప్పు ఫ్రెంచ్ బీన్స్ - 1/4 కప్పు పనీర్ - 100 గ్రాములు ఉల్లిపాయలు - 2 టమోటాలు - 2 అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్.

జీడిపప్పు - 10-12 బాదం పప్పు - 8-10 పాలు లేదా క్రీమ్ - 1/2 కప్పు పెరుగు - 2 టేబుల్ స్పూన్లు నూనె లేదా నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు పసుపు పొడి - 1/2 టీ స్పూన్ కారం పొడి - 1 టీ స్పూన్ ధనియాల పొడి - 1 టీ స్పూన్ జీలకర్ర పొడి - 1/2 టీ స్పూన్ గరం మసాలా - 1/2 టీ స్పూన్ కసూరి మేథీ - 1 టీ స్పూన్ ఉప్పు - రుచికి తగినంత కొత్తిమీర -కొంచెం.

వెజ్ దివానీ హాండీ తయారీ విధానం -ముందుగా ఒక గిన్నెలో వేడి నీరు పోసి జీడిపప్పు, బాదం పప్పులను 15-20 నిమిషాలు నానబెట్టాలి. -నానిన తర్వాత వాటిని మెత్తని పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా పాలు లేదా నీరు కలపవచ్చు. -ఇప్పుడు అన్ని కూరగాయలను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. -పనీర్ ఉపయోగిస్తుంటే దానిని కూడా చిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా వేయించి పక్కన పెట్టుకోవచ్చు. -ఇప్పుడు స్టవ్ మీద అడుగు మందం ఉంటే బాండీ పెట్టి నూనె లేదా నెయ్యి వేడి చేయాలి. -నూనె వేడెక్కిన తర్వాత సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. -తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. -ఇప్పుడు టమోటా గుజ్జు వేసి నూనె పైకి తేలే వరకు ఉడికించాలి. -పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. కొన్ని సెకన్ల పాటు వేయించాలి. -తయారుచేసుకున్న జీడిపప్పు, బాదం పేస్ట్ వేసి బాగా కలిపి 2-3 నిమిషాలు ఉడికించాలి. -పెరుగు వేసి ఉండలు కట్టకుండా బాగా కలపాలి, కొద్దిగా ఉడికించాలి. -ఇప్పుడు కట్ చేసుకున్న అన్ని కూరగాయలు వేసి గ్రేవీతో బాగా కలపాలి. -రుచికి తగినంత ఉప్పు వేసి కలపాలి. -కొద్దిగా నీరు పోసి మూత పెట్టి మీడియం మంటపై కూరగాయలు మెత్తగా ఉడికే వరకు సుమారు 15-20 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి. -కూరగాయలు ఉడికిన తర్వాత గరం మసాలా, కసూరి మేథీని చేతులతో నలిపి వేయాలి. -తర్వాత పాలు లేదా క్రీమ్ వేసి ఒక నిమిషం పాటు ఉడికించాలి. -వేయించిన పనీర్ ముక్కలు వేసి మెల్లగా కలపాలి. -చివరగా తరిగిన కొత్తిమీరతో గార్నిష్ చేయాలి. అంటే వెజ్ దివానీ హాండీ రెడీ.

# సినిమా న్యూస్



# క్యాట్ కూడా సమంతలా పాట పాడుతుందే!



కత్రినా కైఫ్ వెండి తెరపై కనిపించి ఏడాదిన్నర దాటింది. మేరీక్రిస్మస్ అనంతరం అమ్మడు ఇంతవరకూ మరో కొత్త ప్రాజెక్ట్ కమిట్ అవ్వలేదు. మరి ఇంత గ్యాప్ ఎందుకు తీసుకున్నట్లు? అవకాశాలు రాక గ్యాప్ ఇచ్చిందా? వచ్చినా వద్దనుకుందా? లేక నచ్చిన కథలు రాకపోవడంతో వెయిట్ చేస్తోందా? లాంటి ఎన్నో సందేహాలు నెటి జనుల్లో వ్యక్తమవుతున్నాయి. కత్రినా బాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో ఒకరు. ఆమెకు అవకాశాలు రాకపోవడం ఏంటి? అమ్మడు తలుచుకుంటే స్టార్ హీరోలతో సినిమాలు చేయగలదు. ఇండస్ట్రీలో సుదీర్ఘ అనుభవం. నటిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. ఎన్నో పరిచయాలు..ఎంతో మంది దర్శక, నిర్మాతలకు కావాల్సిన నటీమణి. అలాంటి నటికి అవకాశాలు రాకపోవడం అంటూ ఏదీ ఉండదు. సాధారణంగా మనసుకు నచ్చిన పాత్రాలు రాకపోవడం అన్నది జరుగుతుంది. ఈ క్రమంలో కొత్త ప్రాజెక్ట్ లు డిలే అవుతుంటాయి. ఇది ఓ ప్రధాన కారణం కావొచ్చు అన్నది కొంత మంది నెటి జనుల్లో నిన్నటి వరకూ ఉన్న అభిప్రాయం. అయితే కత్రినా వెర్షన్ మాత్రం మరోలా కనిపిస్తోంది. అమ్మడు సమంతలా కొత్త పల్లవి అందుకుంది. ఇకపై తాను కూడా సెలక్టివ్ గా ఉంటానని...మనసుకు బాగా నచ్చితే తప్ప కొత్త సినిమాలేవి చేయకూడదని నిర్ణయించుకున్నట్లు వెల్లడించింది. రెండు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో పాత్రలను పోషించానని..ఇకపై తాను ఏ పాత్ర పోషించిన అది ఎంతో ప్రత్యేకంగా ఉంటే తప్ప కమిట్ అవ్వనంటోంది. అలాంటి పాత్రలు వచ్చే వరకూ ఎదురు చూస్తాను తప్ప! ఆలస్యమవుతోందని కంగారు పడి కొత్త సంతకాలు చేసేయనంటోంది. ఈ నేపథ్యంలో గతంలో ఎదురైన పరాభవాలను గుర్తు చేసుకుంది.

# సీతమ్మ స్పీడ్ ఒక్కసారిగా 20కి పడిపోయిందే!



బాలీవుడ్ నటి అలియాభట్ అలియాస్ సీతమ్మ రెండేళ్ల క్రితం వరకూ ఇండస్ట్రీలో ఎంత యాక్టివ్ గా సినిమాలు చేసేదో? చెప్పాల్సిన పనిలేదు. ఏడాదికి రెండు..మూడు సినిమాలతోనైనా ప్రేక్షకుల మధ్యలో ఉండేది. దాదాపు దశాబ్దం పాటు అమ్మడు ప్రయాణం అలాగే సాగింది. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే మరో ప్రాజెక్ట్ ఒకే చేయడం పట్టాలెక్కించడం జరిగేది. మధ్య లో హాలీవుడ్ ని కూడా టచ్ చేసింది. బాలీవుడ్లో బిజీగా ఉన్నా హాలీవుడ్లో చిన్న రోల్ అయినా కాదనకుండా పని చేసింది. అంత బిజీగా ఉండే అలియాభట్ స్పీడ్ ఒక్కసారిగా తగ్గిపోయింది. ప్రస్తుతం అమ్మడి లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. సెట్స్ లో ఉన్నది రెండు సినిమాలే. ఒకటి ఆల్ఫా అయితే మరోకటి లవ్ అండ్ వార్ ఆల్ఫా ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అమ్మడు స్పై పాత్రలో కనిపించనుంది. యశ్ రాజ్ ఫిలింస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్న చిత్రమిది. అలాగే లవ్ అండ్ వార్ సెట్స్ లో ఉంది. ఈ సినిమా షూటింగ్ నెమ్మదిగా జరుగుతోంది. మరోసారి రణబీర్ కపూర్ తో కలిసి నటిస్తోన్న చిత్రమిది. చేతిలో ఈ రెండు ప్రాజెక్ట్ లు తప్ప కొత్త సినిమాలేవి లేవు. కథలు వింటున్నట్లు కూడా బాలీవుడ్ మీడియాలో ఎక్కడా ప్రచారం కూడా జరగలేదు. దీంతో అలియాభట్ ఖాళీ సమయంలో ఏం చేస్తున్నట్లు? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాధరాణంగా అలియా ఖాళీగా ఉండటం అంటూ తన డిక్షనరీలో ఉండదని ఓ సందర్భంలో తెలిపింది. ఖాళీ సమయంలో కొత్త కథలు వినడం..దర్శక రచయితలో ఇంటరాక్ట్ వంటివి చేస్తానని గతంలో తెలిపింది. వాటిలో నచ్చిన కథలు ఉంటే పిక్ చేసుకుంటుంది. కానీ అలియా ఇప్పుడా పద్దతిని పక్కన బెట్టినట్లు తెలుస్తోంది. ఆల్ఫా చిత్రం ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. లవ్ అండ్ వార్ మాత్రం వచ్చే ఏడాది రిలీజ్ ప్రాజెక్ట్ గా ప్రకటించారు. అలియా భట్ గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది. అంతకు ముందు ఏడాదే హార్ట్ ఆఫ్ స్టోన్ తో హాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో అమ్మడి పాత్ర చిన్నది కావడంతో విమర్శలకు గురైనా? హాలీవుడ్ పరంగా మంచి గుర్తింపు దక్కింది.

# మహేష్ కి మ్యాచ్ అయ్యే బొమ్మ..!



టాలీవుడ్ స్టార్స్ అంతా కూడా భారీ సినిమాలతో పాన్ ఇండియా పాన్ వరల్డ్ రిలీజ్ అంటున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఓజీ తో తన స్టైలిష్ యాక్షన్ సినిమాతో వస్తున్నారు. సుజిత్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఓజీ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. ఐతే ఇప్పటికే ఎన్ టీ ఆర్, రాం చరణ్, అల్లు అర్జున్, ప్రభాస్ ఇలా అందరు పాన్ ఇండియా సినిమాలతో వారి ఇమేజ్ కి తగిన సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఓజీతో తన రేంజ్ సినిమాతో వస్తున్నారు. ఐతే టాలీవుడ్ స్టార్స్ లో మహేష్ ఒక్కడే ఇప్పటివరకు పాన్ ఇండియా రిలీజ్ సినిమా చేయలేదు. అఫ్కోర్స్ ప్రస్తుతం రాజమౌళితో చేస్తున్న సినిమా ఉంది. కానీ స్టార్స్ తమ ఇమేజ్ కి తగిన సినిమాలు.. తమ రేంజ్ పెంచుకునే సినిమాలను చేస్తున్నారు. కానీ రాజమౌళి సినిమా ముందు వరకు మహేష్ సోషల్ మెసేజ్ సినిమాలు చేస్తూ వచ్చాడు. డిఫరెంట్ కంటెంట్ తో కమర్షియల్ సినిమాలు చేయడం మంచిదే కానీ స్టార్ ఖలేజా తెలియాలంటే వాళ్ల ఇమేజ్ కి మ్యాచ్ అయ్యే ఒక భారీ బొమ్మ పడాల్సిందే. మహేష్ కి ఆల్రెడీ రాజమౌళితో సినిమా అలాంటి ప్రాజెక్టే.. అదే కాదు ఆ నెక్స్ట్ కూడా మహేష్ అలాంటి సినిమాలే చేయాల్సి ఉంటుంది. టాలీవుడ్ లో మోస్ట్ ఫ్యాన్ బేస్ ఉన్న వారిలో మహేష్ ఒకడు.. కాబట్టి మహేష్ కూడా తన రేంజ్ కి తగిన సినిమాలు చేస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. మహేష్ కేవలం తెలుగు సినిమాలు చేసే నేషనల్ వైడ్ గా ఫాలోయింగ్ తెచ్చుకున్నాడు. వాణిజ్య ప్రకటనల్లో కూడా మహేష్ ఎక్కువ క్రేజ్ తెచ్చుకున్నాడు. సినిమాల పరంగా తన రేంజ్ పెంచుకోవాలని ఎప్పుడు ప్రయత్నించలేదు.అంతకుముందు బాలీవుడ్ సినిమాలు చేయరా అంటే దే కాంట్ ఎఫర్డ్ మీ అని చెప్పాడు. కానీ ఇప్పుడు తెలుగు సినిమానే పాన్ ఇండియా రిలీజ్ లు అవుతున్నాయి. సంచలనాలు సృష్టిస్తున్నాయి కాబట్టి తెలుగు దర్శకులతోనే మహేష్ పాన్ ఇండియా సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. రాజమౌళి సినిమా తర్వాత మహేష్ సందీప్ వంగ, సుకుమార్ ఇలా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా రేంజ్ లో సక్సెస్ అందుకుంటున్న డైరెక్టర్స్ తో పనిచేస్తారని తెలుస్తుంది.

# 2500 కోట్లకు అధిపతి.. 25లక్షల కోసం పెళ్లిలో డ్యాన్సులు!



ఆ నటుడి నికర ఆస్తి విలువ 2500కోట్లు. కానీ అతడు పెళ్లిలో ఆదాయాన్ని కూడా వదులుకోడు. కేవలం కొన్ని లక్షల కోసం షూటింగ్ మధ్యలో వదిలేసి పెళ్లి రిసెప్షన్ కి వెళ్లాడు. అక్కడ తన డ్యాన్సింగ్ షోని పూర్తి చేసి తిరిగి సెట్లో షూట్ లో చేరాడు. ఈ మొత్తం ఘటనను అతడు చాలా సీక్రెట్ గా ఉంచడం మరొక ఎత్తు. ఇంతకీ ఈ నటుడు ఎవరు? అంటే కచ్చితంగా పరిచయం అవసరం లేని నటుడు. అతడు ది గ్రేట్ ఖిలాడీ అక్షయ్ కుమార్. అతడు ఆ సమయంలో ముజ్సే షాదీ కరోగి సినిమా షూటింగ్ నుంచి స్కిప్ కొట్టాడు. అతడు వెళ్లినట్టు కూడా ఎవరికీ తెలీదు. కానీ పని పూర్తి చేసుకుని తిరిగి టీమ్‌తో చేరిపోయడు. అయితే అతడు ఎందుకు అలా వెళ్లాడు? అంటే... కేవలం డబ్బు సంపాదన కోసం. అయినా డబ్బంటే చేదా? .. కేవలం కొన్ని నిమిషాల ప్రదర్శన కోసం 20లక్షలు సంపాదించే అవకాశం. లాభదాయకమైన పెళ్లి కార్యక్రమం కోసం ఖిలాడీ మధ్యలోనే సెట్ నుంచి జంప్ చేసాడు. పెళ్లికి వెళ్లాడు. అక్కడ చిన్న ప్రదర్శన కోసం అతడు రూ.20 లక్షలు సంపాదించాడు. ఈ విషయాన్ని %-%ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో%-%లో అతడు వెల్లడించాడు. అసలు సెట్ నుంచి వెళుతున్నట్టు కూడా ఎవరికీ తెలియకుండా ఎలా మ్యానేజ్ చేసాడో తెలిస్తే ఆశ్చర్యపోతారు. గాళ్ ఫ్రెండ్ కోసం గోడ దూకిన ప్రేమికుడిలా అతడు సెట్ నుంచి రహస్యంగా జంప్ చేసాడు. ఎవరికైనా తెలిసే లోపే తిరిగి సెట్‌కి వచ్చేయడం మరొక ట్విస్టు. ఆ రోజు సెట్లో ఫరా ఖాన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు.. సల్మాన్ ఖాన్ కూడా సెట్లోనే ఉన్నాడు. అక్షయ్ ఆ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్లాన్ చేసాడు. ఇతరులకు తెలియకుండా అతడు ఫరాకు ఆరోగ్యం బాగోలేదని విరామం అవసరమని చెప్పాడు. అతడి సెక్యూరిటీ గార్డు మోటార్ సైకిల్‌తో సిద్ధంగా ఉన్నాడు. అక్షయ్ దానిపైనే పెళ్లికి వెళ్లాడు.. ప్రదర్శన ఇచ్చాడు.. తనకు రావాల్సిన చెక్కును తీసుకున్నాడు.. సెట్‌లో ఎవరికీ అనుమానం లేకుండా సినిమా సెట్‌కి తిరిగి వచ్చాడు.



# పవర్ ఫుల్ రోల్ మిస్ చేసుకున్న యంగ్ హీరో..ఎవరంటే?

మిరాయ్.. ఎక్కడ చూసినా ఈ సినిమా వైబ్ మారుమ్రోగుతోంది. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరియర్ మొదలుపెట్టి.. జాంబిరెడ్డి సినిమాతో హీరోగా మారి.. హనుమాన్ సినిమాతో ఏకంగా పాన్ ఇండియా హీరోగా మారిపోయారు తేజ సజ్జా. పట్టుమని 30 ఏళ్లు కూడా నిండలేదు. అప్పుడే పాన్ ఇండియా లెవెల్ లో రెండు బ్లాక్ బాస్టర్ విజయాలను సొంతం చేసుకున్నారు. సినిమా అనే వ్యసనంతోనే ఈ స్థాయిలో సక్సెస్ అందుకున్నారు అని ఇప్పటికే పలువురు డైరెక్టర్లు కూడా ప్రశంసలు కురిపించారు. అలాంటి తేజ తాజాగా నటించిన చిత్రం మిరాయ్. ప్రశాంత్ వర్మ డైరెక్షన్లో వచ్చిన 'హనుమాన్' సినిమాతో సూపర్ హీరోగా అవతరించిన ఈయన.. ఇప్పుడు సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని తొలి దర్శకత్వంలో వచ్చిన 'మిరాయ్' చిత్రం ద్వారా సూపర్ యోధ గా అవతరించారు. సెప్టెంబర్ 12వ తేదీన తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా వైడ్ విడుదలైన ఈ సినిమా ఊహించని విజయాన్ని సొంతం చేసుకొని.. బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు వసూలు చేస్తూ దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాకు సంబంధించిన పలు విషయాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. ఈ సినిమాలో మంచు మనోజ్ విలన్ పాత్రలో తన పెర్ఫార్మెన్స్ తో అదరగొట్టేశారు. ఈ పాత్రకు ఆయన తప్ప మరెవరు న్యాయం చేయలేరేమో అనే అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. అంతలా తన నటనతో విశ్వరూపం చూపించేశారు మంచు మనోజ్. అయితే ఇలాంటి పవర్ఫుల్ పాత్ర మొదట మనోజ్ కంటే మరో యంగ్ హీరోకి వెళ్లిందట. ఆయన ఎవరో కాదు సందీప్ కిషన్. టాలీవుడ్ హీరోగా మంచి పేరు సొంతం చేసుకున్న సందీప్ కిషన్ ఈ పాత్ర చేయాలని దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తో పాటు తేజ కోరారట. అయితే ఆ పాత్ర ఆయనకు నచ్చినా .. తనకున్న కమిట్మెంట్స్ కారణంగా ఈ సినిమాను చేయలేకపోయారట.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com